# కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తథ్యం

**● పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు**



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు

చిన్నశంకరంపేట, నవంబర్16: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడి ఏకే గంగాధర్‌రావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం చిన్నశంకరంపేటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉన్నదని, ప్రచారానికి ఎక్కడికి వెళ్లిన ప్రజలు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని, కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు విని ప్రజలు మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే తెల్లరేషన్‌కార్డు ఉన్న కుటుంబాలకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా, సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3000, గ్యాస్ సిలిండర్‌ను రూ.400 లకే అందిస్తారని వివరించారు. రైతుబంధును అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రైతుబీమా, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. బూత్ స్థాయి నాయకులు ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో వివరించాలన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల రైతుబంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి, మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ లతీఫ్, నాయకులు రమేశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభలో బుల్లెట్ల కలకలం

నర్సాపూర్, నవంబర్16: నర్సాపూర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'లో బుల్లెట్ల కలకలం రేగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో అస్లాం అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ హల్‌చల్ చేశాడు. దీంతో అతడిపై అనుమానంతో పోలీసులు అదుపులోకి తీసుకొని పరిశీలించగా రెండు బుల్లెట్లు దొరకడంతో వాటిని స్వాధీనపరుచుకున్నారు. ప్రస్తుతం అస్లాంను పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

## అంతర్జాతీయ కరాటే పోటీలో 25 మంది విద్యార్థులకు బంగారు పతకాలు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 16: రెంజుకీ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మూడో అంతర్జాతీయ ఆన్‌లైన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో 25 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు రెంజుకీ షోటోకాన్ కరాటే వ్యవస్థాపక అధ్యక్షుడు నగేశ్ తెలిపారు. ఈ పోటీల్లో భారత్‌తో పాటు భూటాన్, జపాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్‌తోపాటు 30 దేశాల నుంచి సుమారు 3 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో 25 మంది మెదక్ విద్యార్థులు బంగారు పతకాలు, మరి కొందరు పలు పతకాలు సాధించినట్లు ఆయన వెల్లడించారు.



గద్వాలలో జరిగే అండర్ -14 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన రామాయంపేట విద్యార్థులు

## ఫుట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు రామాయంపేట విద్యార్థులు ఎంపిక

రామాయంపేట, నవంబర్ 16: మెదక్ జిల్లా రామాయంపేట నుంచి అండర్ 14 ఫుట్‌బాల్ పోటీలకు రాష్ట్రస్థాయిలో ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం జరిగే పోటీలకు విద్యార్థులు రామాయంపేట నుంచి గద్వాల్‌కు బయలుదేరి వెళారు. యువజ్యోతి క్లబ్ ఆధ్వర్యంలో రామాయంపేటకు చెందిన విద్యార్థులు అక్షయరతన్, బన్ను శరత్‌చంద్ర, కుస్తి అభిరాంలు అండర్ 14 పోటీలకు ఎంపికయ్యారని రామాయంపేట యువజ్యోతి ఫుట్‌బాల్ కోచ్ బొంతల సత్యనారాయణ తెలిపారు. ముగ్గురు విద్యార్థులు గద్వాల జిలాల్లోని అలంపూర్‌లో జరిగే పోటీలకు శుక్రవారం వెళ్లినట్లు పేర్కొన్నారు.



మెదక్: మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

## ఉపాధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- **ఫీల్డ్ అసిస్టెంట్లకు టార్గెట్‌లను నిర్దేశించాలి**
- **ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిని కల్పించాలి: డీఆర్‌డీవో శ్రీనివాస్ ఆదేశం**

మెదక్ రూరల్, నవంబర్16: ఉపాధిహామీ పథకం పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని డీఆర్‌డీవో శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మెదక్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోలు, ఈసీఎస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందికి గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో, ఏపీడీ బాలయ్య, మెదక్ , చిన్నశంకరం పేట్ మండలల ఎంపీడీవోలు శ్రీరాములు, సంతోశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న పనుల గురించి సమీక్షించి, వచ్చే వారాల్లో చేపట్టబోయే పనుల గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఉపాధిహామీ పథకం కింద అన్ని గ్రామాల్లో పనులు కోరిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు టార్గెట్‌లను నిర్దేశించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ ఉండే విధంగా కూలీలతో పనులు చేయించాలన్నారు. ముఖ్యంగా నర్సరీలను మొక్కలను పెంచడం, గుంతలు తీయడం, ఈజీఎస్ పనులను చేయించాలన్నారు. హరితహారంలో భాగంగా నాటే ప్రతి మొక్కనూ సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులకు ఇరువైపులా మల్లీపర్పస్ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు పచ్చదనానికి ప్రాధాన్యతనిచ్చి వంద శాతం పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మెదక్, శంకరంపేట్ మండలల ఏపీవో ఈసీ వేణుగోపాల్ రెడ్డి, వెంకటసాయి, ఐసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ సమావేశంలో మాట్లాడుతున్న ప్రణీద్‌కుమార్

## ఎస్టీయూతోనే టీచర్ల సమస్యల పరిష్కారం

రామాయంపేట, నవంబర్ 16: తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీయూ టీచర్స్ యూనియన్‌తోనే సమస్యల పరిష్కారం సాధ్యమని, అందుకే సభ్యత్వాలు జోరుగా సాగాలని జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు మెంగర్తి ప్రణీద్‌కుమార్, కార్యదర్శి రాజగోపాల్ అన్నారు. గురువారం రామాయంపేట పట్టణంలోని ఎస్టీయూ సమావేశం ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. రామాయంపేట మండల ఎస్టీయూ కమిటీ అధ్యక్షుడిగా సరాఫ్ ఇంద్రసేనాచారి, ప్రధాన కర్యాదర్శిగా మద్ది శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐరేని రవీందర్‌గౌడ్, ఎండీ రసీద్, శివరాజయ్య, రమేశ్, హరిప్రసాద్, నరసింహ్మారావు, పల్లం రాజు, మహేశ్ పాల్గొన్నారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్ : వరంగల్ రీజినల్ ఆఫీస్ : సిద్దిపేట

వేలం అమ్మకం ప్రకటన (బంగారం)

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల **29-11-2023**న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు **29-11-2023**న సా॥ **04.00 గం.కు** లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా **సంబంధిత శాఖల** వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

| క్ర. సం. | బంగారం రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | బంగారం గ్రాములలో | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 1. | 73195447872 | **శ్రీ మాలోత్ లక్ష్మణ్, తండ్రి: భీమ్లా,** ఇం.నెం. 3-83, రాములు తండా గ్రామం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా-502 313. | 44.13 | గోమారం-8195 |
| 2. | 73195444327 | **శ్రీ మాలోత్ భాస్కర్, తండ్రి: భీమ్లా,** ఇం.నెం. 3-83, రాములు తండా గ్రామం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా-502 313. | 31.50 | గోమారం-8195 |
| 3. | 73195251164 | **శ్రీ తేజావత్ హనుమంత్ నాయక్, తండ్రి: లక్ష్మణ్,** ఇం.నెం. 1-8, టిక్యా తండా గ్రామం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా-502 313. | 23.60 | గోమారం-8195 |
| 4. | 73194965180 | **శ్రీమతి అజిమీరా కములమ్మ, భర్త: అచురామ్,** ఇం.నెం. 3-41, చండి గ్రామం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా-502 334. | 17.40 | గోమారం-8195 |
| 5. | 73192716690 | **శ్రీమతి గోలిపల్లి కృష్ణవేణి, భర్త: లేట్ మాణిక్య రెడ్డి,** బిజిలీపూర్ గ్రామం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా-502 334. | 15.90 | గోమారం-8195 |

**తేది: 16-11-2023, ప్రదేశం: సిద్దిపేట** సం/- **రీజినల్ మేనేజర్, APGVB, సిద్దిపేట రీజియన్.**

## కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షుడు బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులతో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, నవంబర్16: చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఏఎంసీ డైరెక్టర్, కాంగ్రెస్ మండల రైతు సంఘం అధ్యక్షుడు రాజన్నగారి సంజీవరెడ్డి గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సంజీవరెడ్డితో పాటు మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి సిద్ధిరాములు, వడ్ల శివకుమార్‌కు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోకపోవడంతోనే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరామని సంజీవరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బందెల్ల ప్రభాకర్, జంగరాయి బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు గడ్డం సురేశ్ తదితరులు ఉన్నారు.



యూసూఫ్‌పేటలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

## పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

పాపన్నపేట, నవంబర్16: పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, ఆగిపోయిన ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సమస్యల సేకరణలో భాగంగా గురువారం పాపన్నపేట మండలంలోని యూసూఫ్‌పేట, పాపన్నపేట, చీకోడ్, లింగాయిపల్లి, నార్సింగి, కొడపాక, నాగ్సాన్‌పల్లి పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకటరామిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, మండల అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.